బతుకమ్మా.. బతుకమ్మా.. మా తల్లీ బతుకమ్మ

తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. రెండో రోజు అటుకుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గురువారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు, మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు, కోలాట నృత్యాలతో వేడుకలను నిర్వహించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ సంబురాల్లో పాల్గొన్నారు. అనంతరం సమీపంలో చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. – నెట్‌వర్క్

సత్తుపల్లిటౌన్ : మిస్ట్ కళాశాలలో..

సత్తుపల్లి : బాలికల జూనియర్ కళాశాలలో..

పెనుబల్లి : వీ.ఎం.బంజర సాయిబాబా దేవాలయంలో..

కొణిజర్ల : విజయ ఇంజినీరింగ్ కళాశాలలో

కూసుమంచిలో బతుకమ్మ వేడుకలు

మధిర : భరత్ విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్ : 'తెలంగాణ నారాయణ'లో.

ఖమ్మం ఎడ్యుకేషన్ : రెజోనెన్స్ శ్రీనగర్‌లో..

కలెక్టరేట్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఖమ్మం : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

సర్వేను కట్టుదిట్టంగా నిర్వహించాలి: కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 3: ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ ప్రాజెక్ట్ సర్వేను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ సర్వేపై ఆయన గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ అభిషేక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఖమ్మం నియోజకవర్గంలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణపై సమీక్షించారు. నగరంలోని 54వ డివిజన్, రఘునాథపాలెం మండలంలోని రాములు తండాలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు ప్రాంతాలను (ఒకటి పల్లెలో, మరొకటి పట్టణంలో) ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 10 ప్రాంతాల్లో సర్వే ప్రారంభించినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో మాత్రమే రెండు గ్రామీణ ప్రాంతాల్లో సర్వే జరుగుతుందని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: కలెక్టర్

మామిళ్లగూడెం, అక్టోబర్ 3: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి గురువారం సంక్షేమ శాఖలు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భోజనం, డార్మిటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల పరిస్థితిని తెలుసుకున్నారు.

విధులకు సకాలంలో హాజరుకావాలి: ఏసీ

మామిళ్లగూడెం, అక్టోబర్ 3: కలెక్టరేట్‌లోని సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. కలెక్టరేట్(ఐడీవోసీ)లోని వివిధ విభాగాల పనితీరుపై అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో అధికారులతో గురువారం సమీక్షించారు. అన్ని విభాగాల్లో పెండింగ్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్‌జేసీ

ఖమ్మం, అక్టోబర్ 3: ఇటీవల వరదలతో తీవ్రంగా నష్టపోయిన మున్నూరు కాపు కుల స్తులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చిన నిత్యావసర సరుకులను మున్నూ రు కాపు సంఘం ప్రముఖుడు ఆర్జేసీ కృష్ణ గురువా రం ఖమ్మంలో పంపిణీ చేశారు. చాంబర్ ఆఫ్ కా మర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మ, మాటేటి అరుణ, నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, మాటేటి కిరణ్, యర్రా అప్పారావు పాల్గొన్నారు.

ప్రారంభమైన దేవీ నవరాత్రులు

జిల్లా వ్యాప్తంగా శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. మండపాల్లో దుర్గాదేవి ప్రతిమలు కొలువుదీరాయి. మండలపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. – నెట్‌వర్క్

వైరారూరల్ : అష్టగుర్తి గ్రామంలో

వేంసూరు : లింగపాలెంలో..

చింతకానిలో అమ్మవారికి పూజలు

మధిర : అమ్మవారి ఆలయంలో పూజలు

రఘునాథపాలెం : పాండురంగాపురంలో పూజలు

4వ డివిజన్‌లో..

కార్యదర్శి శ్రీనివాసరావుకు ఉత్తమ అవార్డు

చింతకాని, అక్టోబర్ 3: మండల పరిధిలో నూరుశాతం ఓడీఎఫ్ ఫ్రీ గ్రామంగా రూపొందించిన వందనం కార్యదర్శి శ్రీనివాసరావుకు దేశ రాజధాని న్యూఢిల్లీలో స్వచ్ఛభారత్ మిషన్ దివస్ కార్యక్రమంలో భాగంగా జరిగిన అవార్డుల ప్రధానంలో ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రేబెల్లి రామయ్య, ఎంపీవో కైసర్, కార్యదర్శులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

డయల్ 100కు 5,511 కాల్స్: సీపీ

మామిళ్లగూడెం, అక్టోబర్ 3: ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి సహాయం పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత నెలలో డయల్ 100కు 5,511 కాల్స్ వచ్చాయని వెల్లడించారు. వీటిలో 81 ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. డయల్ 100కు తప్పుడు కాల్స్ చేయవద్దని కోరారు.

ప్రక్రియ ఆలస్యమైనా..

అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయలే..

- డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఇంకా రెండు రోజులే..
- ఖమ్మం నగరంలో కొనసాగుతున్న ధ్రువపత్రాల పరిశీలన
- ప్రక్రియను పరిశీలించిన ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 'నమస్తే తెలంగాణ' కథనంపై ఆరా

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 3: ప్రకటించిన షెడ్యూల్ కంటే ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. ఐదు రోజుల్లో మొదటి రెండు రోజులు స్కూల్ అసిస్టెంట్ల జాబితానే రాలేదు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఇంకా రెండు రోజుల్లో సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయాలి. ఐదు రోజుల్లో చేయాల్సిన ప్రక్రియ మూడు రోజుల్లో చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. అయినా అందుకు అనుగుణమైన చర్యలను జిల్లా విద్యాశాఖ చేపట్టలేదు. ప్రారంభం ఆలస్యమైనా పరిశీలనకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయలేదు. మూడు రోజులు గడిచినా సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైంది 800 మంది మాత్రమే. ఇంకా దాదాపు సగం మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంది. జిరాక్సులు, అటెస్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో ఉండడాలు వంటి కారణాలతో ఇంకా చాలామంది హాజరుకాలేకపోయారు. చివరి రెండు రోజులు అభ్యర్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది.

సర్టిఫికెట్ల పరిశీలన వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

మిగిలింది రెండు రోజులే..

డీఎస్సీ–2024 ప్రక్రియ మంగళవారం ఈ నెల 1న ప్రారంభం కావాల్సి ఉండగా విద్యాశాఖ తప్పిదాలతో ఆ రోజు ప్రారంభం కాలేదు. రెండో రోజు 'తిథి' బాగోలేదని, స్కూల్ అసిస్టెంట్ల జాబితా కూడా వెలువడలేదు. దీనికితోడు కొందరు అభ్యర్థులు నామమాత్రంగానే హాజరయ్యారు. ఇలా రెండు రోజులు గడిచిపోయాయి. మూడో రోజు గురువారం ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు, పీఈటీలు హాజరయ్యారు. గురువారం సర్టిఫికెట్ల పరిశీలనకు ఎస్‌జీటీలు 206 మంది, స్కూల్ అసిస్టెంట్లు 233 మంది, లాంగ్వేజ్ పండిట్లు 27 మంది, పీఈటీలు 24 మంది కలిపి మొత్తంగా 490 మంది అభ్యర్థులు వచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌లో మూడు రోజులు ఇప్పటికే గడిచిపోయాయి. ఇంకా రెండు రోజులే ఉన్నాయి. అదనపు బృందాలను పెంచితే తప్ప ప్రక్రియ సజావుగా జరిగిలే లేదు. గురువారం అభ్యర్థులు ఒకే సమయంలో రావడంతో ఉదయం వచ్చిన వారు మధ్యాహ్నం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలతో వచ్చిన కొందరు అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకునేందుకు గంటలు తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

'నమస్తే' కథనంపై ఆరా..

డీఎస్సీ ప్రక్రియలో జరుగుతున్న లోపాలపై 'ఢీ ఎస్సీ' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో గురువారం ఓ కథనం ప్రచురితమైంది. అభ్యర్థులకు మెసేజీలు వస్తున్నా, జాబితాలో పేరు ఉండడం లేదని, ఇలాంటి వాటితో అభ్యర్థులు గందరగోళంలో ఉన్నారని ఆ కథనం వివరించింది. దీంతో ఆయా అంశాలపై కలెక్టర్ స్పందించారు. డీఈవో సోమశేఖర శర్మ నుంచి వివరాలు సేకరించారు. 'మెసేజీలు వచ్చి జాబితాలో పేరులే కపోవడం ఎలా? ఆయా అభ్యర్థుల పరిస్థితి ఏంటి?' అనే వివరాలు తెలుసుకున్నారు. ప్రక్రియ గందరగోళంగా ఉండొద్దని సూచించారు.

పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలి..

డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతున్న రోటరీనగర్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులతో, అభ్యర్థులతో మాట్లాడారు. డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని డీఈవోను ఆదేశించారు. డీఎస్సీ పరిశీలన కోసం 14 బృందాలను ఏర్పాటు చేయగా.. వీటిలో 8 బృందాలు ఎస్‌జీటీ, 6 బృందాలు ఎస్ఏ కోసం కేటాయించినట్లు తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీలో 1:3 నిష్పత్తిలో ఎస్‌జీటీ 855 మంది, స్కూల్ అసిస్టెంట్లు 508 మంది, ఎల్‌పీలు 49 మంది, పీఈటీలు 30 మంది కలిపి మొత్తం 1442 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు చెప్పారు. డీఈవో సోమశేఖర శర్మ, ఎంఈవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 3: ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. నగరంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, బాలికోన్నత పాఠశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

బాగా చదివితే విజయం తథ్యం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 3: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బాగా చదువుతూ, భవిష్యత్ ప్రణాళికలను ఏర్పరచుకుంటే విజయం తథ్యమని రాష్ట్ర మైనింగ్, శాండ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్ అన్నారు. కెరీర్ ప్లానింగ్‌పై నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో గురువారం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. టెక్నాలజీని అభివృద్ధికి మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. క్రీడాపోటీల విజేతలకు మెమెంటోలు అందజేసి అభినందించారు. డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొలిపార నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టా పాస్‌బుక్ రికార్డులను పరిశీలించిన ఆర్డీవో


రికార్డులను పరిశీలిస్తున్న ఖమ్మం ఆర్డీవో గణేష్

బోనకల్లు, అక్టోబర్ 3: మండలంలో పెండింగ్‌లో ఉన్న రైతుల పాస్‌బుక్ రికార్డులను ఖమ్మం ఆర్డీవో జీ.గణేష్ పరిశీలించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో గణేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, పెండింగ్ ఫైళ్ల వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. పాస్‌పుస్తకాలు పెండింగ్ తదితర అంశాలకు సంబంధించి రికార్డులో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ పున్నం చందర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐలు లక్ష్మణ్‌నాయక్, సీ.హెచ్.రమాదేవి, యూడీసీ ఉపేందర్ పాల్గొన్నారు.

గాలి బీభత్సానికి పంట నష్టం

వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ సరిత, ఏవో

కూసుమంచి, అక్టోబర్ 3: గాలివాన బీభత్సంతో మండలంలోని పలు గ్రామాల్లో పంటనష్టం వాటిల్లింది. వరి పొలాలు నేలవాలగా మిర్చి తోటల్లో చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో ఇండ్లు గాలికి లేచిపోయాయి. కూసుమంచిలో సంద్ర ప్రసాద్ రేకుల ఇల్లు పూర్తిగా నేలమట్టమైంది. సూర్యాపేట వయా కూసుమంచి ఖమ్మం రోడ్డులో సోనియా నగర్ వద్ద విద్యుత్ లైన్లు తెగిపడ్డాయి. ఏడీ కోక్యానాయక్ ఆధ్వర్యంలో ఏఈ వెంకన్న, సిబ్బంది హన్మంతరావు, బాలాజీ విద్యుత్‌ను పునరుద్ధరించారు.

కూసుమంచి, అక్టోబర్ 3: వర్షంతో పడిపోయిన వరి పొలాలను వ్యవసాయశాఖ అధికారులు గురువారం పరిశీలించారు. బుధవారం రాత్రి పడిన వర్షంతో పాటు ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో పొలాలు నేల మట్టమయ్యాయి.

ఆర్థిక సర్వేతో సంపద తేటతెల్లం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జూలూరి గౌరీశంకర్

రఘునాథపాలెం, అక్టోబర్ 3: కుల గణన ఆర్థిక సర్వే జరిగితే రాష్ట్రంలోని సంపద తేటతెల్లమవుతుందని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాసిన 'కుల గణన – రిజర్వేషన్లు – శాస్త్రీయ అవగాహన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. నగరంలోని మధురానగర్ కాలనీ గొల్లగూడెం రోడ్డులోగల శ్రీకృష్ణ గోకుల సేవాసమితి ట్రస్ట్ భవన్‌లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వద్ద ఎంత సంపద ఉందో, 10 శాతంగా ఉన్న ఆధిపత్య కులాల వారి ఎంత సంపద పోగుపడిందో కుల గణన ఆర్థిక సర్వేతో తేలిపోతుందని అన్నారు. రాష్ట్రంలో 60 శాతంగా బీసీలు ఉన్నారని, అసెంబ్లీలో మాత్రం వీరి సంఖ్య 19 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఓట్లేసే యంత్రాలు కాదని, అధికార రాజ ముద్రలని తెలియజెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. బిచ్చాల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, జిల్లా యాదవ సంఘం నాయకుడు కూరాకుల నాగభూషణం, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, ఇతర నాయకులు–ప్రముఖులు కత్తి నెహ్రూగౌడ్, మల్సూరు, వెంకన్న గౌడ్, గోవిందు, సింగాల బిక్షం, నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా డెయిరీపై అవగాహన

మధిర రూరల్, అక్టోబర్ 3: మధిర పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో గ్రామదీపికలు, పాల మిత్రలకు ఇందిరా డెయిరీపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఏడీ కిశోర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

కూసుమంచి, అక్టోబర్ 3: ఎరువులను ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవని ఏడీఏ సరిత అన్నారు. కూసుమంచిలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను గురువారం ఆమె పరిశీలించారు. స్టాక్ ఉన్నా లేనట్లు చూపించి అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని, ఇలాంటి వాటికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఏడీఏ హెచ్చరించారు.

శాంతి నిలయంలో దివ్యాంగులకు అన్నదానం

వైరాటౌన్, అక్టోబర్ 3: మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ వాస్తవ్యులు తిగుల్ల రాజేష్, కృష్ణవేణి దంపతులు బోనకల్‌లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంలోని దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు.

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు సిగ్గుచేటు

వైరాటౌన్, అక్టోబర్ 3: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో మంత్రి హోదాలో ఉన్న మహిళ సాటి మహిళల పట్ల మాట్లాడడం సిగ్గుచేటు అని వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముళ్ళపాటి సీతారాములు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదగాలి అనుకుంటే ప్రజలకు సేవ చేయాలి, కానీ సినీ హీరోయిన్లను వారి వ్యక్తిగత జీవితాలతో చెలగాటం ఆడడం సరి కాదని, ఆమె వ్యాఖ్యలకు తెలంగాణ మహిళా లోకం సిగ్గుపడుతోందన్నారు.

వరద బాధితులకు బియ్యం, నగదు వితరణ

వేంసూరు, అక్టోబర్ 3: 'నా ఖమ్మం కోసం నేను' కలెక్టర్ పిలుపు మేరకు మండలంలోని జయలక్ష్మీపురం, శంభూనిగూడెం గ్రామాల ప్రజలు గురువారం బియ్యం, రూ.27 వేల నగదు అందజేశారు. జయలక్ష్మీపురం గ్రామస్తులు రూ.17 వేలు, 3.25 క్వింటాళ్ల బియ్యం, శంభూనిగూడెం గ్రామస్తులు రూ.10 వేలు, 2.25 క్వింటాళ్ల బియ్యాన్ని గ్రామపెద్దలు శ్రీనివాస్, కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో అందజేశారు.

మండలాల్లో కుటుంబ డిజిటల్ సర్వేలో సమస్యలు

కూసుమంచి/ చింతకాని/ మధిర/ సత్తుపల్లి టౌన్/ ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ డిజిటల్ సర్వేలో పలు అంశాలు సమస్యలుగా తయారవుతున్నాయి. డేటా ఎంట్రీ పాంలో డబుల్ పామ్స్ రావడం, ఆధార్ కార్డులో తప్పులు ఉండడం, ఇంటి పేర్లు తప్పుగా రావడం కుటుంబ యజమాని సక్రమంగా చెప్పలేక పోవడం, గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండి ప్రస్తుతం విడిగా ఉంటున్న వారికి ప్రత్యేకంగా రెండో ఫాంలో నింపడం ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల్లో వేర్వేరుగా ఉండడం ఇలాంటి సమస్యలు అధికారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. మైన్స్ సెక్రటరీ, జిల్లా స్పెషల్ ఆఫీసర్ సురేంద్రమోహన్ ధర్మాతండా కుటుంబ డిజిటల్ కార్డుల నమోదును తనిఖీ చేసి పలు అంశాలపై మీ సేవ కమిషనర్ రవి కిరణ్‌తో మాట్లాడారు. డబుల్ డేటా ఫాం ఉంటే వాటిల్లో ఒక దానిని క్యాన్సిల్ చేస్తే మొత్తం పోతుందేమో అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ధర్మాతండా టీం–1కు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, టీమ్–2కు డీటీ కరుణ శ్రీ బాధ్యులుగా వ్యవరిస్తూ గురువారం సాయిత్రానికి 80 కుటుంబాల డేటా ఎంట్రీలు పూర్తి చేశారు. చింతకాని, మధిర, సత్తుపల్లి టౌన్, ఖమ్మం రూరల్ మండలాల్లోనూ ఫ్యామిలీ డిజిటల్ సర్వేలు జరిగాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

DOCUMENT LOST
I, L.Jayasree, W/o. J.Pradeep Kumar (Late), R/o. H.No. 11-516, Sriram Street, TNGO's Colony, Khammam. I have lost my original link docuemnt sale deed bearing No. 1424/2023. RO. Bhadradri Kothagudem. While conducting raids in writer basthi gollagudem in my stion limits lost my document. If any one found please : 9014739642.

పాస్‌పోర్టు, సర్టిఫికెట్స్ పోయినవి
మందపాటి సుప్రియ, W/o.మదన్మోహన్‌రెడ్డి, R/o. రామన్నపాలెం గ్రామం, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా అను నేను రామన్నపాలెం నుండి సత్తుపల్లి ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో సర్టిఫికెట్స్ ఉన్న బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. (డాక్యుమెంట్ నెం. G5763984, Issue date : 05/11/2007) దొరికినవారు సంప్రదించగలరు.
Cell :9492366478

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616